

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 01 నవంబర్ 2025 పేజీలు 8




# సర్కారు కార్యాలయాలకు సౌర వెలుగులు

- సర్కారు కార్యాలయాలకు సౌర వెలుగులు
- పర్యావరణానికి హాని జరగకుండా.. బిల్లుల భారం నుంచి విముక్తి కలిగేలా 'పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన అమలు

**నల్లగొండ ప్రతినిధి, మేజర్ న్యూస్:**

సౌర విద్యుత్తును ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో వినియోగం అధికంగా ఉండే ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా.. పర్యావరణానికి హాని జరగకుండా.. బిల్లుల భారం నుంచి విముక్తి కలిగేలా.. సౌర విద్యుత్తును వినియోగంలోకి తెచ్చేందుకు కేంద్రం 'పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన'ను అమలులోకి తెచ్చింది. ఈ మేరకు జిల్లాకు ఒక గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేసి పథకం అమలు చేస్తారు.

**ఎంపిక ఇలా..**

కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 5 వేల కంటే ఎక్కువ జనాభా కలిగిన గ్రామాల్లో అధిక సౌర విద్యుచ్ఛక్తి కలిగిన ఒక గ్రామాన్ని మోడల్ గ్రామంగా ఎంపిక చేస్తారు.

**తగ్గనున్న బిల్లుల భారం..**

ఈ పథకం కింద గ్రామంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయ భవనంపై కేంద్ర ప్రభుత్వ నిధులతో సౌర విద్యుత్తు ప్లాంట్లు నిర్మిస్తారు. దీంతో కార్యాలయాలకు బిల్లుల భారం తగ్గడంతో పాటు అంతరాయం లేని సరఫరా జరుగుతుంది. ప్రభుత్వ కార్యాలయాలపై సౌర పలకల ఏర్పాటుకు అనువైన భవనాల గుర్తింపు, పరిమాణాలు తదితర అంశాలపై అధికారులు పూర్తిస్థాయిలో సర్వే చేపట్టి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు.

## దేశ ,పౌరుల ఐక్యమత్యం కోసమే

# రన్ ఫర్ యూనిటీ

### జిల్లా కేంద్రంలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం




**1000 మందికి పైగా పౌరులతో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం. కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ , ఎస్పీ**

**సూర్యాపేట మేజర్ న్యూస్:**

. దేశ, పౌరుల ఐక్యమత్యం కోసమే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, ఎస్పీ నరసింహ లు అన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం, పోలీసు అమరవీరుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ చౌరస్తా నుండి మినీ ట్యాంక్ బంద్ వరకు 1000 మందికి పైగా పౌరులు, యువత, విద్యార్థులతో కలిసి ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో దేశ ఐక్యమత్యం, పౌరుల ఐక్యమత్యము, దేశ భద్రత దేశ సమగ్రత దృఢమైన యువత తెలిపే పాటలు నినాదాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషి గా ప్రసిద్ధి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ స్వతంత్ర అనంతరం భారతదేశమంతా ఏకీకృతంగా ఉండాలని దేశంలో ఉన్న సుమారు 560 కి పైగా సంస్థానాలను ఏకీకృతం చేసి భారత దేశ ఐక్యమత్యాన్ని చాటారని అన్నారు. ఈ సందర్భంగా ఈయన జయంతిని జాతీయఐక్యమత్య దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందని దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్ అండ్ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నందు పెద్ద ఎత్తున యువత పాల్గొనడం అభినందనీయమని అన్నారు. (మిగతా వార్త 2వ పేజీలో)

## బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటాం:పభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించిన బీసీ కులాల చట్టసభలలో రిజర్వేషన్ల సాధనకై ధర్మదీక్ష కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. బీసీలకు చట్టసభల్లో 42% రిజర్వేషన్ కల్పించే బిల్లును తెలంగాణ ప్రభుత్వం చట్టం చేసి కేంద్రానికి పంపినప్పటికీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ బిల్లును అడ్డుకుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు లభిస్తే, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో బీసీ బిడ్డలకు పెద్ద ఎత్తున అవకాశాలు లభిస్తాయి. బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీలు ఏకమై ముందుకు రావాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి పేరు రాకుండా చూడాలనే ఉద్దేశంతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోందని ఆరోపించారు. విద్యావంతులు, విద్యార్థులు, మేధావి వర్గం బీసీ సమాజాన్ని



మేల్కొల్పే బాధ్యత తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూబీసీ బిల్లు కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపట్టినా కేంద్ర ప్రభుత్వానికి (మిగతా వార్త 2వ పేజీలో)

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ



(వార్త 5వ పేజీలో)

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నెరవేరిన సొంతింటి కల

## తొలి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే సామేల్

**మోత్కూర్,మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సొంతింటి కల నెరవేరుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మోత్కూరుపట్టణ కేంద్రం లోని ఒకటో వార్డు లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు ఇక్కిరి కృష్ణవేణి నిర్మాణం పూర్తి చేసుకున్న ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. కృష్ణవేణి తో కలిసి రిబ్బన్ కట్ చేసి, గృహప్రవేశం చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలోనే తొలి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, తుంగతుర్తి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు కాగా, మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో 150 ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 5 లక్షలకు కొంత మేర డబ్బులు కలుపుకొని కృష్ణవేణి ఇల్లు మంచిగా కట్టుకున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 22 నెలలో పేదలకు ఇందిరమ్మఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు ఉచితబస్సు, రైతులకు రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ, ఉద్యోగాల కల్పన చేసిందన్నారు. తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు కూలిపోయిన మోత్కూరు మల్లికార్జున



చారి ఇంటిని సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా చూస్తానన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పి జ్యోతి, మున్సిపల్ కమీషనర్ కె సతీష్ కుమార్,ఏపీఐడిసి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, డిసిసి ఉపాధ్యక్షులు పైళ్లసోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మినర్సింహారెడ్డి,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, భాస్కర్ రెడ్డి, పేలపూడి సత్యనారాయణ, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, మందుల సురేష్, పల్లెర్ల వెంకన్న, ఎం యాదయ్య, పల్లపు సమ్మయ్య, అంతటి నర్సయ్య, లెంకల వేణు, కారుపోతుల శ్రీనివాస్, బందెల రవి, సుంకిశాల అనిల్ , పాలోజు శేఖర్,ఇక్కిరి బీరయ్య,నాగరాజు,పాండు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ,పౌరుల ఐక్యమత్యం కోసమే రన్ ఫర్ యూనిటీ

(మొదటి పేజీ తరువాయి)

దేశ సమగ్రతను దేశ భద్రతను దేశ ఐక్యమత్యాన్ని చాటడంలో యువత ముందుండాలని చెడు అలవాట్లకు చెడు పనులకు దూరంగా ఉంటూ మహానుభావులకు ఘనమైన నివాళి ఘటించాలని కలెక్టర్ కోరారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలు పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమం ముగింపు, సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి జాతీయ ఐక్యమత్య దినోత్సవం సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈరోజు ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని వెయ్యి మంది పౌరులతో జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా నుండి సద్దల చెరువు వరకు నిర్వహించడం జరిగిందన్నారు . ఇంత పెద్ద ఎత్తున యువత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. స్వతంత్ర అనంతరం భారతదేశంలో విడివిడిగా ఉన్న సుమారు 560 సంస్థానాలను ఏకీకృతం చేసి ఒక దృఢమైన దేశంగా నిర్మించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి మరువలేనిదని ఆయన సేవలను గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం 31 అక్టోబర్ ను జాతీయ సమైక్యత దినోత్సవం గా నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆ మహానుభావుడి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ యువత పౌరులు సన్మార్గంలో నడవాలని, సత్ప్రవర్తతో ఉండాలని దృఢమైన ఐకమత్యం గల భారతదేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిసిఆర్బి డిఎస్పి రవి, ఆర్టీఏ అధికారి జయప్రకాష్ రెడ్డి, జిల్లా ఫైర్ అధికారి కృష్ణా రెడ్డి, తహసీల్దార్ కృష్ణ, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, జైల్ సూపరింటెండెంట్ సుధాకర్, ఎక్సైజ్ సర్కిల్ అధికారి మల్లయ్య, ఫైర్ స్టేషన్ ఎస్ ఐ జానయ్య, పట్టణ ఎస్ ఐ లు, సాయిరాం, మహేందర్ నాథ్, శివతేజ, ఆర్ ఎస్ ఐ లు సురేష్, అశోక్, రాజశేఖర్, సాయిరాం, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువత అన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

**గరిడేపల్లి, మేజర్ న్యూస్:**



ఇటీవల వచ్చిన మొంథా తుఫాను వలన అకాల వర్షాలు పడి రైతుల చేతికి వచ్చిన పంటలు మొత్తం కిందపడి, నీట మునిగి, రైతులు ఆర్థికంగా నష్టపోయి దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే క్షేత్ర స్థాయిలో అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి రైతులను ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గరిడేపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ అధికారి కార్యాలయం ముందు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం మండల వ్యవసాయ అధికారి ప్రియతమ్ కుమార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య మండల కార్యవర్గ సభ్యులు కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కట్టా నర్సింహా రావు, పోకల ఆంజనేయులు, ప్రతాని సైదులు , అంబటి వెంకటరెడ్డి,పంగ గోవిందు,షేక్ నబి సాహెబ్, చిల్లా వీరయ్య,అంబటి గోవిందరెడ్డి పాల్గొన్నారు.

## ధర్మ యుద్ధ కరపత్ర ఆవిష్కరణ

**చండూర్, మేజర్ న్యూస్:**



బిసి, ఎస్సి, ఎస్టి, రైట్స్ %డ%రాజ్యాధికార జేఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 9న నల్గొండ జిల్లా కేంద్రంలో జరుగు ధర్మ యుద్ధ సభ కరపత్రాన్ని చండూరు మండల కేంద్రంలో జెఎసి మండల నాయకులు శంకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కన్వీనర్ రాఘవేంద్ర యాదవ్ మాట్లాడుతూ నేడు తెలంగాణలో 90% శాతం ప్రజలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు విద్య లేదు, ఉపాధి లేదు, భూమి లేదు, వైద్యం లేదు, రాజ్యం లేదు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో అణగారిన వర్గాల రాజ్యాధికారం కోసం %డ% సామాజిక న్యాయం కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, రైట్స్అండ్ రాజ్యాధికార జెఎసి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలో జరుగు ధర్మ యుద్ధ సభకు విద్యావంతులు, మేధావులు, అగ్రవర్ణ ప్రజాస్వామ్య ప్రేమికులు, ప్రజలు స్వశక్తి స్వధర్మంతో పాల్గొని ధర్మ యుద్ధ సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు రాంబాబు శీను లింగయ్యను . చండూరు ఈరిగి శంకర్ . దామర శ్రీశైలం , బుషిపాక రాజేష్ , సుమన్ , వెంకటేష్ , ఆడపు శంకర్ , రాజకుమార్ ,పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటాం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

(మొదటి పేజీ తరువాయి)

చీమకుట్టినట్టుగా కూడా లేదు. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు వి హనుమంతరావు ,ఆర్ కృష్ణయ్య ,జాజుల శ్రీనివాస్ గౌడ్, కోదండరామ్, విశారదన్, జస్టిస్ ఈశ్వరయ్య ,రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవులు, డాక్టర్ నిజ్జన రమేష్, డాక్టర్ వట్టికూటి రామారావు ,సాంబశివ, డాక్టర్ కంకల ఎలేందర్ కురుమ ,లింగస్వామి కురుమ,రెడ్డి శ్రీనివాసపాల్గొన్నారు. ముదిరాజ్, కోరే కుమార్, స్వామి,అరుణ్,సుధాకర్, మహేందర్ పాల్గొన్నారు.

## ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊంజల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు. సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. వివిధ రకాల పూలతో, తులసి దళాలతో,పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో,కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు. మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారు చేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో 17,82,669/- ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**మోత్కూర్, మేజర్ న్యూస్:**




సర్దార్ వల్లభాయి పటేల్ 150 జయంతి వేడుకలను శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మాజీ మెంబర్ కొణతం నాగార్జున రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షురాలు చాడా మంజుల రెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు పోచం సోమయ్య, ప్రదాన కార్యదర్శులు జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ, మరాఠీ విజయలక్ష్మి, కందుకూరి ప్రకాష్, శ్రీధర్ గౌడ్, ముత్తినేని తిరుమలేష్, వనం రేణుకా, టంగుటూరి వెంకన్న, లక్ష్మీనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## డిఏపిసియు ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**



శుక్రవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం 2025 లో భాగంగా తారక రామ్ నగర్ లో డిస్టిక్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోల్ యూనిట్ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ సాయి శోభ ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పైన అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పిఓడిటిటి డాక్టర్ వీణ, డాక్టర్ నిరోషా, డాక్టర్ నితీషా, డిఎపిసియు డిస్టిక్ సూపర్వైజర్ సంపత్ అయ్యా, స్విడ్ స్వచ్ఛంద సంస్థ కే భాను కుమార్, ముత్యాలు, చంద్రమౌళి, నరసింహ ,హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి పక్కనే 11 కేవీ లైన్ స్తంభాలు..!

### భయాందోళనలో వాహనదారులు
### ప్రైవేట్ కంపెనీ స్వలాభం కోసం
### ప్రజలకు ఇబ్బందులు
### ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం
### కరెంటు శాఖ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం

**చింతలపాలెం, మేజర్ న్యూస్ః**

పులిచింతల రహదారి ప్రధాన మార్గం మీద రహదారికి ఆనుకొని కేవలం కొద్ది అడుగుల దూరంలోనే 33 కేవీ హైటెన్షన్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడంతో వాహనదారుల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఇది సరిపోక రహదారికి పక్కనే 11 కేవీ లైన్ స్తంభాలు కూడా ఏర్పాటు చేసి, ఒక ప్రైవేట్ కంపెనీ స్వలాభం కోసం సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ – ఆంధ్రా రాష్ట్రాలను కలిపే ఈ ప్రధాన రహదారిపై ప్రతిరోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యం లో, రోడ్డుకు ఆనుకొని విద్యుత్ స్తంభాలు ఉండటం ప్రమాదాలకు ఆహ్వానం పలికినట్లే అని ప్రజలు పేర్కొంటున్నారు.ఒకవేళ చిన్న ప్రమాదం జరిగినా





ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉంది. ప్రజల ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రహదారిపై హైటెన్షన్ స్తంభాలు ఏర్పాటు చేయడం కరెంటు శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు మండిపడుతున్నారు. వెంటనే స్తంభాలను రహదారి నుంచి సురక్షిత దూరంలోకి తరలించాలనిడిమాండ్ చేశారు. అధికారులుపట్టించుకోకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**మునగాల,మేజర్ న్యూస్ :**



మునగాల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మైలారిశెట్టి. నాగేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశ నిర్మాణంలో పటేల్ కృషి ఎంతో ఉంది అన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని ఆపరేషన్ పోలో ద్వారా భారతదేశంలో విలీనం చేయడం జరిగింది అన్నారు భారతదేశంలోని 565 సంస్థానాలను ఏకం చేసి అఖండ భారతదేశం నిర్మాణంలో అతని కృషి వల్లే అని అన్నారు. కార్యక్రమంలో రానాబోతు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పనస రమేష్,ఉపాధ్యక్షులు కపిల్ రెడ్డి వినోద్ రెడ్డి సైదులు సుధాకర్ శ్రీకాంత్,గుండు ప్రకాష్,పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘననివాళి

**చౌటుప్పల్,మేజర్ న్యూస్ :**



భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అర్థ వెంకట్ రెడ్డి ఆమె చిత్రపటానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కంచరకుంట్ల రాంరెడ్డి, లింగ స్వామి గౌడ్, రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ నరసింహ, అల్లాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు అర్థ జనార్దన్ రెడ్డి, సాయి పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

**మర్రిగూడ, మేజర్ న్యూస్:**




సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఎస్సై మునగాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మర్రిగూడ బస్టాండ్ నుంచి చౌరస్తా వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థులతో కలిసి అధికారులు మార్నింగ్ వాకింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షుడు రాజేందర్ నాయక్ ,మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్, పందుల రాములు గౌడ్, వేనేపల్లి శ్రీనివాసరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుల్ సత్తి, శ్రీనివాస్ ,గీతా, శిరీష, సందీప్, రవి, కిరణ్ , యూత్ సభ్యులు సైదులు, కిషోర్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

**హుజూర్నగర్ మేజర్ న్యూస్**



ఇందిరా గాంధీవర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేస్తూ నివాళులరించారు. హుజూర్నగర్ నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ సైదా ,మాట్లాడుతూ గరీబుల గుండెల్లో చెరగని జ్ఞాపకాలు ధీరత్వంలో తిరుగులేని సంతకం ఇందిరమ్మ అన్నారు. కార్యక్రమంలో హుజూర్నగర్ గౌడ సొసైటీ ప్రెసిడెంట్ వల్లపుదాసు కృష్ణ గౌడ్ , మాజీ డీసీసీ నాయకులు మాల్సుర్ అలీ , మాజీ కౌన్సిలర్ బెల్లంకొండ శ్రీనివాస్ , మాజీ కౌన్సిలర్ కంకణాల పుల్లయ్య జక్కల మల్లయ్య , మేళ్లచెరువుముక్కంటి , కోడి ఉపేందర్ కస్తాల దిల్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః**



నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోశుక్రవారం రోజు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ మార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శ్రీను, సహకార సంఘం డైరెక్టర్ శంకరాచారి, మాజీ సర్పంచ్ లు చింతమల్ల సైదులు, ఆకారపు వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు నక్క రమాదేవి, కత్తి శ్రీనివాస్ రెడ్డి, కొణతం కృష్ణారెడ్డి, గంగా రంగారెడ్డి, పేర్వాల రంగారెడ్డి, వెంకట సైదులు, గంట సైదులు, కర్ణం వినోద్ , వీరబాబు,ఉదయ్, రాము మాజీ ఎంపీటీసీ శ్రీరాములు, రామకృష్ణ, పల్లె భాస్కర్, పోతురాజు నారాయణరెడ్డి, అశోక్, సతీష్ ,రాంబాబు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీకి ఘన నివాళులు

**పాలకీడు, మేజర్ న్యూస్ః**



సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో భారత దేశ మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 41వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, మార్కెట్ చైర్మన్ విజయలక్ష్మి నరసింహారావులచే వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళా శక్తికి మార్గదర్శిగా ఇందిరా గాంధీపేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికీ బాటలు వేసిందన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

**మర్రిగూడ, మేజర్ న్యూస్:**



భారతదేశ తొలి మహిళా ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు మర్రిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రధానిగా దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామ శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ ,నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు మేకల జగన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెందు నర్సింహ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొడాల ఆల్వాల్ రెడ్డి, మాజీ సర్పంచ్లు నున్సవత్ బిచ్యునాయక్, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలా వెంకటరెడ్డి, ఎలిమినేటి సత్తిరెడ్డి, యాదయ్య, నక్క తిరుపతయ్య, జిల్లా శంకర్, మాధగోని శ్రీనివాస్, గొట్టిముక్కల ప్రకాష్, బిక్షమాచారి, సిర్పంగి శ్రీనివాస్ ,గ్యార వెంకటేష్, రమావత్ శ్రీను నాయక్, సత్తయ్య, బడేటి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రారంభం కాని వరి కొనుగోలు కేంద్రాలు

**మర్రిగూడ, మేజర్ న్యూస్:**

మండలంలో ఇప్పటివరకు వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలు కాటేస్తుండడంతో రైతుల కష్టం నేలపాలవుతుంది. మండల వ్యాప్తంగా మెజార్టీ రైతులు వరి పంట వేసిన నేపథ్యంలో ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందాలని కంటిలో ఒత్తులు వేసుకొని చూస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం స్పందించి వెంటనే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తుకాల పరిశీలన

**చౌటుప్పల్,మేజర్ న్యూస్ :**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం విషయంలో ఎలాంటి అవతవకలు జరగకుండా చూసుకోవాలనీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య సూచించారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లోనీ ధాన్యం తేమలను, తూకాలను ఆయన పరిశీలంచారు.ఆయన వెంట పౌర సరఫరాల జిల్లా నిర్వాహకుడు హరికృష్ణ,అడిషనల్ డీర్డివో జంగారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయ వెంకట్, పబ్బు శ్రీకాంత్, సిసి నర్సింహా పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

**చివ్వెంల,మేజర్ న్యూస్ః**

మొంథా తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు,వరదలు ,ఈదురు గాలులు వల్ల జిల్లా వ్యాప్తంగా వేలాదిఎకరాల్లో వ్యవసాయ పంటలు, ఉద్యాన పంటలు నష్టపోయాయని దెబ్బతిన్న పంటలను సర్వే జరిపి రైతాంగానికి నష్టపరిహారం వెంటనే అందించాలి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ చివ్వెంల మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్ట పరిహారాల నమోదులో స్వంత భూములు కలిగిన సాగు దారుల తోపాటు వాస్తవ సాగు దారులైన కౌలు రైతులను గుర్తించి పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తక్షణమే యుద్ధ ప్రాతిపదికన దెబ్బతిన్న అన్ని పంటలను సర్వే చేసి ఎకరానికి ఆహార పంటలకు రూ. 50,000 వాణిజ్య పంటలకు రూ. 75000, ఉద్యాన పంటలకు రూ.లక్ష చొప్పున పరిహారం చెల్లించే విధంగా చర్యలుచేపట్టాలని డిమాండ్ చేశారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ చంద్రశేఖర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో



సిపిఎం మండల కార్యదర్శి ఇట్ట మల్ల స్టాలిన్, సిపిఎం మండల కమిటీ సభ్యులు బొప్పాని సులేమాన్, వల్లపు దాసు జానయ్య, సిఐటియు జిల్లా నాయకులు ఏర్పుల అమ్మయ్య, నాయకులు యేసు, నవీన్, తురక భద్రయ్య, రమేష్, వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నాయకురాలు ఇందిరా గాంధీ

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



ఇందిరా గాంధీ భారత రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నాయకులలో ఒకరిగా గుర్తింపు పొందారనీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో ఇందిర గాంధీ 41వ వర్ధంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి వెంకటయ్య పూలమాల సమర్పించి నివాలర్పించారు. ఇందిరా గాంధీ తన రాజకీయ చాకచక్యం, సామాజిక న్యాయానికి నిబద్ధతకు ప్రసిద్ధి చెందిందని అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు సుర్వి నర్సింహా, రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యుమ్,సంఘటన కార్యదర్శి నల్ల నర్సింహా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయ వెంకట్, పబ్బు శ్రీకాంత్ గౌడ్,కాంగ్రెస్ ఒబీసీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఆవుల ఏసు యాదవ్,ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకుర రాజయ్య, మాజీ యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకులింగస్వామి, సూర్కంటి బాలకృష్ణ, ఏజాజ్, గోపాల్, జవహర్ బాల మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెద్దగోని రమేష్,ఐఎన్టియుసి పట్టణ కమిటీ అధ్యక్షుడు ముత్యాల గణేష్,ప్రధాన కార్యదర్శి చాంద్ పాష, ఊదరి యాదయ్య,ఉడుగు వెంకటేష్, ప్రభాకర్, శంకర్ మధు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పెద్దపీట.. మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్

**కనగల్, మేజర్ న్యూస్ః**



ప్రభుత్వ పాఠశాలలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో %శ్రీ% అదనపు గదులు ఆటల కు ఆటస్థలం, టెన్నిస్ కోర్ట్, కబడ్డీ ప్లే గ్రౌండ్ ఏర్పాటుకు సర్వ శిక్ష అభియాన్ పథకం కింద నిధులు మంజూరైనట్లు వివరించారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు రుచికరమైన భోజనం సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో కేజీబీ వీ ఎస్ఓ స్వప్న, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యత కోసమే రన్ ఫర్ యూనిట్

**కనగల్లు, మేజర్ న్యూస్ః**




పోలీస్ ల ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం ఘమంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పౌరులు ఐక్యత కోసమే రన్ ఫర్ నిర్వహించడం జరిగిందని కనగల్ఏ రాజీవ్ రెడ్డి అన్నారు. ఒక్క మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జాతీయ దినోత్సవం, పోలీస్ అమరవీర వారోత్సవాలు ముగింపు సందర్భంగా శుక్రవారం మోడల్ స్కూల్, కేజీబీ విద్యార్థులచే రన్ ఫర్ యూనిట్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పోలీసులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

**మునగాల, మేజర్ న్యూస్ :**

మొంథా తుఫాన్ తాకిడికి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని అని మునగాల మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తొగర్ రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మునగాల మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో పంట పొలాలను మునగాల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పంటలపరిశీలించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు పంటలను పరిశీలన చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో మునగాల గ్రామ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, సుంకరి అజయ్ కుమార్, నర్రా వెంకటరెడ్డి, గోపిరెడ్డి, బిఆర్ఎస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతకు మూలస్తంభంవల్లభాయ్ పటేల్

**మునగాల, మేజర్ న్యూస్:**




జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా మునగాల మండల కేంద్రంలో మోడల్ స్కూల్ నుండి గణపవరం ఎక్స్ రోడ్ వరకు శుక్రవారం మునగాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో మునగాల సర్కిల్ సిఐ డి.రామకృష్ణారెడ్డి , ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ , ఎస్సై బి ప్రవీణ్ కుమార్ , పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు అనగానే మనకు గుర్తొచ్చేది ధృడమైన సంకల్పం, అచంచల నాయకత్వంఆయన కఠినమైన, న్యాయమైన నిర్ణయ శక్తి వల్లే మన దేశం ఒకే జెండా, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రభుత్వం కింద ఒకటిగా నిలిచింది. తన దృష్టిలో భారతదేశం కేవలం రాజకీయ సమాఖ్య కాదు– ఇది మనసుల సమైక్యం అని అన్నారు. నేడు గుజరాత్‌లోని నర్మదా నదీ తీరాన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన (182 మీటర్లు) ఏకత్వ చిహ్నం 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' ఆయన విశాల హృదయానికి, భారత ఐక్యతా సంకల్పానికి సజీవ నిదర్శనం అని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న అందరితో జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది,న్యూ ప్రజ్ఞ స్కూల్ కరస్పాండెంట్ కే. కృష్ణమూర్తి, గంధం సైదులు, మోడల్ స్కూల్, ప్రజ్ఞాస్కూల్ విద్యార్థులు, గ్రామానికి చెందిన యువతీ, యువకులు పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ పాఠశాల సందర్శన

**చిట్యాల, మేజర్ న్యూస్ః**



చిట్యాల మండలం పెద్దకాపర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాలను శుక్రవారం శ్రవణ్ కుమార్ సందర్శించారు.ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టార్లను, ఎండిఎం రిజిస్టార్లను పరిశీలించారు . పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులపై ఉపాధ్యాయులందరు ప్రత్యేక శ్రద్ధవహించి వంద శాతం ఫలితాలు సాధించే విధంగా కృషిచేయాలనీ కోరారు. మధ్యాహ్న భోజనమును పరిశీలించి వంట కార్మికులతో మాట్లాడారు. విద్యార్థులు హ్యాండ్ వాష్ చేసే ఏరియాలో నీళ్లు నిలవ ఉండడాన్ని పరిశీలించి ఆ నీళ్లు బయటికి వెళ్ళడానికి అవకాశం లేని కారణంగా ఎంపీడీవో తో ఫోన్ లో మాట్లాడి పెద్దకాపర్తి ఉన్నత పాఠశాలకు రెండు ఇంకుడు గుంతలు మంజూరుచేస్తూ నిర్మాణమయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదా నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ యూనిటీ డే ర్యాలీ

**చింతలపాలెం, మేజర్ న్యూస్ః**




సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో శుక్రవారం జాతీయ ఐక్యతా దినోత్సవంసందర్భంగా చింతలపాలెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ర్యాలీలో మండల తహసీల్దార్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ నా యకత్వంవల్లే భారతదేశం ఒకటిగా అవతరించింది. యువతరం ఆయన స్ఫూర్తితో ముందుకు సాగితేనే దేశ అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో రామచంద్ర రావు,ఎంపీఓ భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, లకావత్ విజయ్, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు మోర్తాల వెంకట్ రెడ్డి, బిజెపి మండల నాయకులు కాటిబోయిన లింగరాజు, వెంకటేశ్వర్లు, ఉషోదయ విద్యాలయం కరస్పాండెంట్ ఏడుకొం డలు, జడ్.పి.హెచ్.ఎస్ నారాయణ రావు, గుజ్జుల నరేందర్ రెడ్డి,చింతిరాల సురేందర్, నిరుద్యోగ కన్వీనర్ నరసింహ,పాల్గొన్నారు.

## చింతలపాలెం లో సీసీఐ కేంద్రం ప్రారంభం

**చింతలపాలెం, మేజర్ న్యూస్ః**



చింతలపాలెంలో మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) ఆధ్వర్యంలో భారతమ్మ కాటన్ మిల్లులో సీసీ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్ ప్రధాన అతిథిగా హాజరై, సీసీఐ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "రైతులు తమ పత్తి పంటను సకాలంలో సీసీఐ కేంద్రానికి తీసుకువచ్చి మద్ధతు ధర పొందాలన్నారు. ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ, "పత్తి పంటను సరిగా ఆరబెట్టి, తేమ శాతం తగ్గే విధంగా చూసుకోవాలి. అప్పుడు మాత్రమే రైతులకు సరైన ధర లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఐఅధికారి దుర్గ ప్రసాద్ ఎమ్మార్వో సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ వేములూరి రంగాచారి, వ్యవసాయ అధికారి శశాంక్, ఏఎంసీ సెక్రటరీలు, మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు..

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ

**తిరుమలగిరి (సాగర్,) మేజర్ న్యూస్:**
మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ,విద్యార్థులతో మాట్లాడుతూ, బాగా చదువుకోవడంద్వారా సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని విద్యార్థినిలకు సూచించారు. . పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను, అదేవిధంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలన చేసి, .ఫేస్ రికగ్నిషన్ ఆప్ (ఎఫ్ ఆర్ ఎస్) ద్వారా ఆన్లైన్లో అటెండెన్స్ పరిశీలించారు.పాఠశాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పారిశుద్ధ్యం ,విద్యార్థినిల ఆరోగ్యం, భోజనం, తదితర అంశాలపట్ల ఏలాంటి సమస్యలు రాకుండా చూడాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు . జిల్లా కలెక్టర్ 9 వ, తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో బయో సైన్స్ తోపాటు, వివిధ సబ్జెక్టులు, జనరల్ నాలెడ్జ్ పై ప్రశ్నలు అడిగారు. బాగా చదువుకోవడం ద్వారా మంచి స్థానంలో ఉండొచ్చని, అంతేకాక విద్యార్థినిలు ఆర్థికంగా వారి కాళ్ళపై వారు నిలబడవచ్చని, అప్పుడే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. అనారోగ్యానికి గురి కాకుండా మంచి ఆహారం తీసుకో



వాలని, పరిశుభ్రత పాటించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత, ఉన్నారు.అలాగే మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో భిక్షం రాజు, పంచాయతీరాజ్ ఏఈ సైదులుపాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**బీబీనగర్,మేజర్,న్యూస్:**



ఉక్కుమనిషి భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతివేడుకలుశుక్రవారంమండలకేంద్రంలోబిజెపిమండలపార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి పాల్గొని మాట్లాడుతూ 562 స్వదేశీ సంస్థానాలను ఏకం చేసి ఆధునిక భారతదేశానికి పునాది వేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్కే చెందుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ కడెం పాండు రంగం,ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి పసులాది రామచందర్, మండల ప్రధాన కార్యదర్శిలు కాసుల శ్రీకాంత్ గౌడ్,గూడూరు శ్రీనివాసరెడ్డి,మండల ఉపాధ్యక్షులు, బానోతు బాల్య నాయక్,మండల కార్యదర్శిలు,రాంపల్లి రేణుక,ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు బిట్ల రవి, మండల యువమోర్చా అధ్యక్షులు కనిగోని వంశీ గౌడ్,మండల యువమోర్చా ఉపాధ్యక్షులు,కోతి ప్రదీప్ గౌడ్,బానోతు బుచ్చా నాయక్,పసులాది శ్రీకాంత్ ముదిరాజ్, గూడూరు బాల్ రెడ్డి, బానోతు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ సీతారామ రావు

**తిరుమలగిరి, మేజర్ న్యూస్ :**



తిరుమలగిరి మండలం లోని రాజన్న కొక్య నాయక్ తండా, తొండ గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ సీతారామ రావు సందర్శించారు.వర్షం కారణంగా తడిసిన ధాన్యము రాశులను పరిశీలించారు.తడిసిన ధాన్యం. తేమ శాతం వచ్చిన ధాన్యం ను వెంటనే కాంటాలు వేసి సూర్యాపేట శ్రీ సాయిరాం రైస్ మిల్లుకుతరలించాలని ఆదేశించారు. కార్యక్రమం లో డిర్ డి వో, డి సీ ఎస్ వో,పీడీ అప్పారావు, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహనబాబు, పంచాయతీ అధికారి యాదగిరి తహసిల్దార్ హరిప్రసాద్ ఏవో నాగేశ్వర్ రావు, ఎంపీడీఓ లాజర్ సీసీ నాగయ్య జీపీవో మధుసూదన్, నాగలక్ష్మి డీటీ లు రాజశేఖర్, శ్రీధర్ రెడ్డి,పాల్గొన్నారు.

## జాయింట్ సెక్రటరీ గా కొండే లింగస్వామి

**చిట్యాల, మేజర్ న్యూస్:**



ఢిల్లీలోని ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ గా చిట్యాల మండలం తాళ్ల వెల్లల గ్రామ వాసి, సోషల్ వర్క్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కొండే లింగస్వామి ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎన్నికల్లో ఆయన గెలుపొందినట్లు యూనివర్సిటీ ఎన్నికల అధికారులు ప్రకటించారు. వీరి కార్యవర్గం 2027 వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తంచేశారు

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

**చివ్వేంల,మేజర్ న్యూస్.**




సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో కుడకుడ జిల్లా పరిషత్తు హై స్కూల్ నుండి ఐయిలపురం ఫ్లైఓవర్ వరకు యూనిటీ రన్ పర్ కార్యక్రమాన్ని ఎస్సై లు వి మహేశ్వరు,కనకరత్నం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల యువకులు, అధి కారులు మార్నింగ్ వాకింగ్ చేశారు.

## నేటి నుంచి యూరాలజీ మెగా హెల్త్ క్యాంప్

**మేజర్ న్యూస్, నల్లగొండ ప్రతినిధి**
నల్లగొండ పట్టణంలోని ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లోనేటి నుండి ఈ నెల 30 వరకు యూరాలజీ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ క్యాంపులో రోగులకు ఉచిత ఓపి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ క్యాంపు ద్వారా కిడ్నీలలో రాళ్ళు, ప్రోస్టేట్,మూత్ర సంబంధిత వంటి ఆపరేషన్ లు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.పూర్తి వివరాలకు 78421 57372, 83672 83674 గల ఫోన్ నెంబర్లు కు సంప్రదించాలని కోరారు.

## శిశువును విక్రయిస్తే ఇక జైలుకే

**మర్రిగూడ , మేజర్ న్యూస్:**
గర్భిణీ బాలింతలకు తల్లులకు శిశువిక్రయాలు భృణ హత్యలపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. పుట్టిన ఆడపిల్లలను అమ్మడం చట్టరీత్యా నేరమని వారికి కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. లింగ వివక్షత చూపొద్దని అందరూ సమానమని వివరించారు. సంవత్సరముల నుండి ఐదు సంవత్సరంల వరకు జైలు శిక్ష విధిస్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ఎం శ్రీలత, అంగన్వాడీ టీచర్స్ కలమ, ఆర్ యాదమ్మ, అంబిక, శారద, గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

## కోటాయగూడెం, చిట్టపు వారి గూడెం రోడ్లు బురదమయం ప్రయాణం చేయలేక ప్రజల ఇక్కట్లు

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**



ఏండ్లు గడుస్తున్న ఇప్పటికి ఇంకా రోడ్డు సౌకర్యం సరిగా లేని గ్రామాలు కనిపిస్తూనే ఉన్నాయి. మండలంలోని కోటయ్య గూడెం , చిట్టపు వారి గూడెం గ్రామ ప్రజలు ఊరు నుండి బయటకు వెళ్లాలన్నా బయట నుండి ఊరికి తిరిగి రావాలన్నా భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపిన కేవలం రోడ్డు విస్తరణ కోసం మరమ్మతులు చేసి మధ్యలో కాలువల వదిలేయడంతో విపరీతంగా కురుస్తున్న వర్షాలకు నీరు అందులో నిలిచిపోయి బురదగా మారి ఇప్పటికే ఐదారు వాహనాలు జారిపడి స్వల్ప గాయాలతో బయటపడిన పరిస్థితి. గ్రామాల ప్రజలు రోజు నరకంగా ప్రయాణం సాగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు రోడ్డు పనులు వెంటనే త్వరితగతిన పూర్తిచేసేలాచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పాలకీడు మండల కేంద్రంలో 2కే రన్

**పాలకీడు, మేజర్ న్యూస్:**




పాలకీడు మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ పేరుతో 2 కె రన్ నిర్వహించటం జరిగింది.పట్టణ ఎస్ఐ ఆర్ కోటేష్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జాతీయ సమైక్యతను చాటిచెప్పేలా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని పట్టణ పోలీసు విభాగం లో ప్రతిష్టాత్మకంగా చేపట్టమన్నారు. .మండల విద్య అధికారి ఇంజమూరి కాటయ్య మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర భారతదేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు వందలాదిమంది స్వదేశీ స్థానాలను దేశంలో విన్నీలను చేసి దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఎంతో కృషి చేశారన్నారు. మన దేశ సమగ్రతను ఐక్యతను పెంపొందించుకోవాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందన్నారు.

## రాష్ట్ర స్థాయి రగ్బీకి ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:**



నేరడుగొమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి రగ్బీ ఆటల్లో ఎంపిక య్యారు.నల్గొండ జిల్లా స్థాయి అండర్ 14,అండర్ 17 విభాగంలో ఖాదర్ మెమోరియల్ కళాశాలలో జరిగిన ఆటల్లో మా పాఠశాల నుండి అండర్ 17 విభాగంలో ఎస్.మిట్టి,జి.మహాలక్ష్మి,కె.రంగ ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో ఎన్.మాధవి, రాధిక,కే.చందు,ఎన్.శ్రీకాంత్ ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థిని,విద్యార్థులకు ప్రిన్సిపాల్ కొర్ర శిరీష అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలన్నారు.కార్యక్రమంలో పిడి శ్రీను నాయక్,ఉపాధ్యాయులు కోటేష్ నాయక్,లాలు నాయక్, గణేష్, రాజ్యలత,చందు నాయక్, ఆంజనేయులు,సునీత,కొండల్, శేఖర్ పాల్గొన్నారు.

# ప్రజల భద్రత పోలీసుల విధి:ఎస్పీ నరసింహా

**గరిడేపల్లి, మేజర్ న్యూస్:**

గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం వార్షిక తనిఖీలో భాగంగాఎస్పీ సిబ్బంది పనితీరును, రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విలేఖర్లతోమాట్లాడుతూ అక్రమరవాణా అరికట్టేందుకు రౌడీషీటర్లు నిఘా పెట్టేందుకు అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మూలా ప్రతి ఎంట్రీలో పైలెట్ ప్రాజెక్టు కింద రెండు వందల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అనుక్షణం మానిటరింగ్ చేసే విధంగా రూపకల్పన చేశామన్నారు అందులో ఎక్కువ శాతం గరిడేపల్లి మండలంలో 60 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నేరాలపై ప్రత్యేకంగా నిఘా పెట్టి క్రైమ్ రేట్ తగ్గించడానికి కృషి చేస్తున్నామన్నారు. దొంగతనాలు దోపిడీలు గంజాయి, రౌడీషీటర్స్, చైన్ స్నాచర్, బైక్ దొంగతనాలు, పిడిఎస్ బియ్యం వంటి క్రైమ్ రేట్లను తగ్గించడానికి, ప్రజలకు రక్షణ ధైర్యాన్ని కల్పించేందుకు సీసీ కెమెరాలు దోహదపడతాయన్నారు. మండలంలో ఐదు ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించినట్లు డ్రమ్ములు స్టాపర్స్ జిగ్ జాగ్ విధానంలో వాహనాల వేగాన్ని తగ్గించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారుప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడంతో పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా కొంతమేరకు తగ్గిందన్నారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు



దొంగతనాలు తగ్గాయని, సైబర్ నేరాలు, గంజాయి వాడకం పెరిగిందని మంచివారిని తోడ్పాటునందిస్తూ, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. గరిడేపల్లి పోలీస్ క్వాటర్స్ నిర్మాణానికి ఉన్నతాధికారులకు నివేదిక పంపామని త్వరలో నూతన క్వాటర్స్ మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హుజుర్ నగర్ సీఐ చలమంద రాజు, ఎస్సై చలిగంటి నరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**చిట్యాల, మేజర్ న్యూస్:**



చిట్యాల పట్టణ కేంద్రంలో భారత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం కనకదుర్గ సెంటర్లో అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన%శీ%గా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సుంచు శ్రీను ,బీజేపీ సీనియర్ నాయకులు యానాలా శంకర్ రెడ్డి ,ఎస్ సి మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్ గ, బీజేపీ సీనియర్ నాయకులు చికిలం మెట్ల అశోక్, కన్నె బోయన మహాలింగం, పల్లె వెంకన్న ,బోడిగే అశోక్ ,కంచర్ల శంకర్ రెడ్డి, దామరోజు నాగరాజు, కన్నెబోయిన మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీకి ఘన నివాళులు

**ఆత్మకూర్ (ఎం), మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు చౌరస్తాలో తొలి మహిళా భారత దేశ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు ఎం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి దేశానికి అందించిన సేవలను గుర్తుచేసుకొని కొనియాడారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు కూరెళ్ళ అనిల్,బూత్ అధ్యక్షులు రంగ స్వామి,మురారిశెట్టి మల్లేశం,ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, ఎన్ఎస్ యుఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ శ్రీను,కొండపల్లి ముత్యాలు,దిగోజు శ్రీనివాసచారి,ఎడ్ల మోహన్ రెడ్డి, ఎండీ జహంగీర్, పరకాల భాస్కర్,మోలుగు ఉపేందర్,ఎండీ అఫ్జల్,సూరారం రాము,మొలుగూరి సత్యనారాయణ,పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి:చండూరు సిఐ ఆదిరెడ్డి

**చండూర్, మేజర్ న్యూస్:**



కుల, మత ,వర్గ, లింగ బేధాలు లేకుండా ప్రజలందరూ ఐకమత్యంతో మెలుగుతూ జాతీయ సమైక్యతలో భాగస్వామ్యం కావాలని చండూరు సిఐ ఆదిరెడ్డి అన్నారు. శుక్రవారం చండూరు పట్టణంలో భారత తొలి ఉప ప్రధాని, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా చండూరుపోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డాన్ బాస్కో కాలేజ్ నుండి 2 కే రన్ ను జెండా ఊపి ప్రారంభించారు.సిఐ ఆదిరెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ కొరకు ప్రతి ఒక్క యువత నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు ఎస్ ఐ ఎన్.వెంకన్న, డాన్ బాస్కో కాలేజ్ కరస్పాండెంట్ డాక్టర్ విల్సన్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా పురస్కారాలు పరిశోధనపై ఆసక్తిని పెంపొందిస్తాయి

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**



విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఇవ్వడం ద్వారా వారికి పరిశోధన పట్ల ఆసక్తిని కలిగించి, వారు నూతన ఆవిష్కరణలు చేయడానికి దోహదపడుతుందని, వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తు0దని కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి తెలియజేసారు. కమీషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ప్రతీ సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రాష్ట్ర స్థాయి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ పోటీలలో కళాశాలకు గణిత శాస్త్ర విభాగ0లో పురస్కారం లభించిందని ఆయన తెలియజేసారు. రాష్ట్రంలోని 150 కళాశాలలు అన్ని విభాగాలలో ఈ పోటీలలో పాల్గొంటాయని, మొదట జిల్లా స్థాయిలో ఎంపిక చేసి, వాటిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తారని,అందులో తెలుగు విభాగం, గణిత శాస్త్ర విభాగం రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగా, గణిత శాస్త్ర విభాగంలో రాష్ట్ర స్థాయి పురస్కారం లభించిందని తెలియజేసారు. ఈ పురస్కారం ఈనెల 29, 30 వ తేదీలలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, హైదరాబాద్ లో జరిగిన కళాశాలల ప్రధానాచార్యుల సమావేశంలో ఈ పురస్కారాలను ప్రదానం చేసారు. బహుమతి పొందిన విద్యార్థులను, వారికి మార్గదర్శకులుగా నిలిచిన అధ్యాపకురాలు శ్రీమతి నాగోలు శోభా రాణిని కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## ఐక్యతకు మూల స్తంభం సర్దార్ వల్లభాయ్ పటేల్

**తిరుమలగిరి మేజర్ న్యూస్:**



దేశ ప్రజల ఐక్యతకు మూల స్తంభం సర్దార్ వల్లభాయ్ పటేల్ అని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. తిరుమలగిరి పూలే చౌరస్తాలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా తిరుమలగిరి పోలీసులు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ఫాతిమా పాఠశాల వరకు రన్ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సర్దార్ పటేల్ స్ఫూర్తిని తీసుకుని ప్రజలందరూ ఐక్యతను చాటాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగారం సర్కిల్ సీఐ నాగేశ్వరరావు, తిరుమలగిరి ఎస్సై సిహెచ్. వెంకటేశ్వర్లు, తహసీల్దార్ బి.హరిప్రసాద్ పాల్గొన్నారు.

## ఎరగాని నాగన్న గౌడ్‌కు పరామర్శ

**హుజూర్నగర్ టౌన్, మేజర్ న్యూస్:**



ఇటీవల ప్రమాదానికి గురైన ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్‌ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మెట సుబ్బరాజు, జక్కుల మల్లయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఎంఏ అబ్దుల్ మజీద్ భాయ్, ఎడవెల్లి వీరబాబు, బొడ్డు గోవిందరావు, పి రామ్మూర్తి, బెల్లంకొండ వెంకట్ నారాయణ, పోతుల జ్ఞానయ్య, మేళ్లచెరువు ముక్కంటి, గంజి శివ, లచ్చిమల్ల నాగేశ్వరరావు, సుదర్శన్ బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, ఐల వెంకన్న, సప్పిడి సావిత్రి,పాశం కోటమ్మ,జహీరా బేగం,హనీఫ్ జక్కుల సుజాత, భార్గవ్, తదితరులు ఉన్నారు.

## మొంథా తుపానుకు కుంగిన కల్వర్టు

**ఆత్మకూర్ (ఎం), మేజర్ న్యూస్:**



మండలంలోని పల్లెర్ల గ్రామంలో మోంథా తుఫాను వలన ఇటీవల కురిసిన భారీ వర్షానికి పల్లెర్ల కూరెళ్ల మధ్యన పల్లెర్ల పెద్ద చెరువు మత్తడి పారి కల్వర్టు ఆర్సీసీ పైపుల మధ్య మట్టి కొట్టుకపోయి శుక్రవారం ఉదయం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుని ఇటుక డాక్టర్ ట్రాక్టర్ దిగబడి స్కూల్ పిల్లల బస్సు, ఆర్టీసీ బస్సు అటుగా వెళ్ళేవాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వరి కోతలు జరుగుతున్న సమయం కాబట్టి వరి కోత మిషన్లు రైతులు ధాన్యం తరలించే ట్రాక్టర్లు ఆ దారి గుండా వెళ్ళని పరిస్థితి ఏర్పడింది కల్వర్టు దగ్గర మత్తడి కాల్వ మూలమలుపు వలన తార్ రోడ్డు సైతం కోతకు గురైంది. అధికారులు స్థానిక శాసనసభ్యులు స్పందించి కల్వర్టుకు తగు నిధులను మంజూరు చేసి పనులు పూర్తిచేయాలని గ్రామ ప్రజలు కోరారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**చింతపల్లి మేజర్ న్యూస్:**



చింతపల్లి మండలం రాజ్యానాయక్ తండా వద్ద హైదరాబాద్ సాగర్ రహదారిపై శుక్రవారం ఉదయం గుర్తు తెలియనీ వాహనం ఢీకొని సుమారు 45 ఏళ్ల వ్యక్తి మృతి చెందాడు. చింతపల్లి ఎస్సై ముత్యాల. రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం తెలుపు రంగు చొక్కా ,నీలిరంగు టీ షర్టు, బ్లూ రంగు ఫార్మల్ ప్యాంట్ ధరించిన మృతుడు ఆచూకీ తెలిసినవాళ్లు చింతపల్లి పోలీసులకు 8712670230,8712675858. సమాచారం ఇవ్వాలని కోరారు.

# నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ 2కె రన్

## ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :-**

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ పర్ యూనిటీ కార్యక్రమంలో బాగంగా 2కె రన్ కార్యక్రమం పట్టణ కేంద్రంలోని యన్.జి కళాశాల నుంచి క్లాక్ టవర్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది,స్థానిక యువత, విద్యార్థిని విద్యార్థులు,ఇతర అధికారులు దాదాపు 500 మందితో ఈ పరుగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సర్దార్ పటేల్ చిత్ర పటనికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి, 550 కి పైగా సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయుటకు కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయి పటేల్ అన్నారు. అనంతరం జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ



డిఎస్పి కొలను శివరాంరెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు రాజశేఖర్ రెడ్డి,మహా లక్ష్మయ్య, జితేందర్ రెడ్డి, శ్రీను నాయక్,రఘువీర్ రెడ్డి ఆర్ ఐ లు సంతోష్, శ్రీను,సూరప్ప నాయుడు, హరిబాబు ఎస్సైలు సైదులు, గోపాల్ రావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటితరం నాయకులకు ఇందిరాగాంధీ స్ఫూర్తి ఎమ్మెల్యే మందుల సామెల్

**తిరుమలగిరి, మేజర్ న్యూస్ :**



దేశంలోని నిరుపేదలకు కూడు, గుడ్డు, అందించిన నిరుపేదల పెన్నిధి భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. తిరుమలగిరి పూలే చౌరస్తా లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ 41వ వర్ధంతిసందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశపు మొదటి మహిళా ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ అని తెలిపారు. ఆమె తన రాజకీయ చాకచక్యం, సామాజిక న్యాయానికి నిబద్ధతకు ప్రసిద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇందిరా గాంధీ స్ఫూర్తిని ఆదర్శనంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పిఎసిఎస్ఏ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, పట్టణ అధ్యక్షులు వీరేష్,అశోక్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, వీరు నాయక్, మల్లయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



పట్టణ కేంద్రంలోని సాన్ జాన్ విద్యానికేతన్ పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 2న నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరంను పట్టణ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరం ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని అన్నారు. .

## వరి, పత్తి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

**అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్ః**



మొంథా తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు అడవిదేవులపల్లి మండలంలోని దెబ్బతిన్న వరి పత్తి పంటలను మండలం వ్యవసాయ అధికారి.జి సరిత పరిశీలించారు. ఈసందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో ఏఇఒ లు లావణ్య నరేష్ , రైతులు పాల్గొన్నారు.

## భారత దేశ ఉక్కు మహిళ ఇందిరాగాంధీ

**సూర్యాపేట, మేజర్ న్యూస్ః**



దేశానికి తొలి మహిళ ప్రధాని ఇందిరా గాంధీ దేశం కోసం ప్రాణాలర్పించిన వీరనారిగా పేరు తెచ్చుకున్న ఉక్కుమహిళా అని మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం(రెడ్ హౌస్ )లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించి మాట్లాడారు. ఇందిరా గాంధీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికీ బాటలు వేశారని గుర్తు చేశారు ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు ఆంజాద్ అలీ బైరు శైలందర్ పోలగాని బాలుగౌడ్ పందిరి మల్లేష్‌గౌడ్ రవి సైదులురాంబాబు మధుకర్ ఆజాద్ శ్రీను పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత దినోత్సవం

**అడవిదేవులపల్లి,మేజర్ న్యూస్ః**




సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్తు హై స్కూల్ నుండి బస్టాండ్ వరకు యూనిటీ రన్ పర్ కార్యక్రమాన్ని ఎస్సై శేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు వివిధ స్కూల్స్ పిల్లలు యువకులు, తో కలిసి మార్నింగ్ వాకింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, యూవత పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యత దినం

**నాగారం, మేజర్ న్యూస్ః**




నాగారం మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ పేరుతో గురువారం 2 కె రన్ సీఐ నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జాతీయ సమైక్యతను చాటిచెప్పేలా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని ఉదయం పోలీస్ స్టేషన్ నుండి హై స్కూల్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం కొనసాగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరి కిషోర్ శర్మ, ఎంపీడీవో భీమ్ సింగ్ పాల్గొన్నారు.

## రోడ్డు కల్వర్టుల తనిఖీ

**నూతనకల్,మేజర్ న్యూస్ః**



మండల కేంద్రం నుండి యడవల్లి వరకు గల రోడ్డు కల్వర్టులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం తనిఖీ చేయడం జరిగిందని ఎంపీడీవో సునీత తెలిపారు. దానికి సంబంధించిన ఎస్టిమేషన్స్ ను రెడీ చేసి జిల్లా అధికారులకు పంపించనున్నట్లు వారు తెలిపారు. అలాగే నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఈ పిఆర్ మాధవి, డిఈ పిఆర్ లింగ్యా నాయక్, ఏఈ పీఆర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం

**మునుగోడు,మేజర్ న్యూస్:**




దేశ సమైక్యత ఐక్యత కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని మునుగోడు ఎస్సై ఇరుగు రవి అన్నారు. శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2 కే రన్ ఫర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్దార్ పటేల్ చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి, ఆయన సేవలను స్మరించారు. అనంతరం జాతీయ ఏకతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్,మాజీ ప్రజా ప్రతినిధులు పందుల భాస్కర్, ఏఎస్సై వెంకటేశ్వర్లు,హెడ్ కానిస్టేబుల్ లు సైదులు,గోవిందరాజు, శ్రీనివాస్ రావు,శివరామకృష్ణ, కానిస్టేబబుల్స్ వీరాంజనేయులు,నాగేశ్వరరావు, వెంకన్న, రమణ రెడ్డి,రఘుమ రెడ్డి,వినోద్,బాలాజీ,సతీష్ హరితేజ,పావని యువకులు దుబ్బ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

**తిరుమలగిరి, మేజర్ న్యూస్:**




తిరుమలగిరి మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్,జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షేక్ చాంద్ కళాశాల జాతీయ ఏక్తాదివస్ ప్రతిజ్ఞ, 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజీవ్ కుమార్ మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని, ఆయన ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అందరూ దేశ సమైక్యత కోసం కృషి చేయాలని తెలిపారు.

# అండర్ పాస్ బ్రిడ్జిలో నీటిని వెంటనే తొలగించాలి

**రామన్నపేట,మేజర్ న్యూస్:**

రామన్నపేట పరిధిలోని కొమ్మాయిగూడెం, సిరిపురం రైల్వే అండర్ పాస్ వంతెన వద్ద వర్షం మూలంగా నిలిచిపోయిన నీటిని తొలగించి విద్యార్థుల, ఆయా గ్రామాల ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం రైల్వే అధికారులను డిమాండ్ చేశారు. సి.పి.ఎం, ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులు,తల్లిదండ్రులతో కలిసి స్థానిక రైల్వే స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం సంబంధిత అధికారి పీ.డబ్ల్యూ కృష్ణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే అధికారులు ముందు చూపు లేకుండా అండర్పాస్ వే నిర్మాణం చేయడంతో వర్షాలు పడిన ప్రతిసారి నీళ్లు నిలిచిపోయి నిత్యం ప్రయాణికులు రాకపోకలు సాగించలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గత రెండు రోజులుగా వడ్ల లారీ మధ్యలోనే ఆగిపోయి రాకపోకలకు అడ్డుగా ఉండిపోయిందని, స్థానిక మండల కేంద్రంలో ఉన్న పాఠశాల లకు వచ్చే విద్యార్థులకు బస్సులు రాక తల్లిదండ్రులు ప్రతినిత్యం చుట్టూ తిరిగి పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఈ విషయంపై అనేకసార్లు విన్నవించినా రైల్వే అధికారులు పట్టించుకోవడంలేదని, తమ రైళ్లకు 10 నిమిషాలు అంతరాయం కలిగిన వెంటనే స్పందించే రైల్వే అధికారులు గత పది రోజులుగా ప్రయాణికులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నా



ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానగొండ రామచంద్రం, మెట్టు శ్రవణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, శానకొండ వెంకటేశ్వర్లు, అప్పం సురేందర్, నాగటి లక్ష్మణ్, ఆకిటి శ్రీను, ఉన్న దత్తాద్రి, కుమారస్వామి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**తుర్కపల్లి,మేజర్ న్యూస్**



ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశంలో ఉన్న సంస్థానాలన్నిటిని ఆయన రాజకీయ చాతుర్యంతో దేశంలో కలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా ,సీనియర్ నాయకులు కందుకూరి చిన్న చలమయ్య ,పెండెం నరసింహులు, గోనె కృష్ణ, రాజు, కందుకూరి వేణు, డొంకెన ప్రభాకర్ ,మాడోత్తు సురేష్ నాయక్ ,మోహన్ నాయక్, కానుగంటి భాను పాల్గొన్నారు.

## జాతీయ ఏకతా దినోత్సవం వేడుకలు

**నడిగూడెం, మేజర్ న్యూస్ :**




భారతదేశ ఉక్కు మనిషి,తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నడిగూడెం మండల కేంద్రంలో శుక్రవారం జాతీయ ఏకతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) వేడుకలను ఘనంగా నిర్వహించారు. పటేల్ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు పిలుపు మేరకు నడిగూడెం పోలీస్ వారు నిర్వహించిన ఏక్తా పరుగులో యువతి, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశ సమైక్యత కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలల విద్యార్థులతో ఐక్యతకు నిదర్శనంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎంపీడీవో మల్సూర్ నాయక్,ఎస్సై జి అజయ్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ నాయక్,పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**వలిగొండ, మేజర్ న్యూస్ః**



మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొలువైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు శుక్రవారం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి శ్రీ విష్ణ సహస్రనామ సోత్ర పారా భగవదనుజ్ఞ శ్రీ విశ్వకేశన ఆరాధన వాసుదేవ పుణ్యహ వాచనం రక్షాబంధనం ఋత్విక్ వరణము అంకురార్పణ ధ్వజపట ఆధివాసము నివేదన తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి ఆలయ ఈవో సల్వాద్రి మోహన్ బాబు ఆలయ అర్చకులు భక్తులు దర్శించుకున్నారు.

## విద్యుత్ షాక్ తో 3 పాడి గేదెలు మృతి

**నాగారం, మేజర్ న్యూస్ః** నాగారం మండలం ఈటూరు గ్రామానికి చెందిన నిరుపేద రైతు పేరాల చంద్రుకి చెందిన మూడు పాడి గేదెలు కరెంట్ తీగలు తెగి కింద పడి పోవటంతో కరెంట్ వైర్లు తగిలి మూడు అక్కడికక్కడే మరణించాయి..వీటి విలువ సుమారు 200000(రెండు లక్షలు) ఉంటుందని, అధికారులు స్పందించి తమని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మికంగా తనిఖీ

**హాలియా, మేజర్ న్యూస్ః**



వర్షాలు తగ్గినందున కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని ఆరబెట్టుకుని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు .రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని సిద్ధంగా ఉన్నట్లయితే కాంటాలు వేసి మిల్లులు పంపిస్తామని చెప్పారు. శుక్రవారం ఆమె అనుముల (హాలియా) మండలం, రామడుగు లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం కుప్పలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం వర్షం తగ్గినందున ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని, 17% తేమ వచ్చిన వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరితగతిన ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్,డిఆర్డిఓ శేఖర్‌రెడ్డి , ఎమ్మార్వో రఘు పాల్గొన్నారు

## ఆలేరు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 2కె రన్

**ఆలేరు,మేజర్ న్యూస్:**




రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఆలేరు పోలీస్ స్టేషన్ తరఫున భారత ఐక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఆలేరు పట్టణంలో ఘనంగా "2కె రన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు పట్టణ కేంద్రం నుండి ప్రారంభమైన రన్‌లో స్థానిక వీఆర్ కాలేజ్ విద్యార్థులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని దేశ సమైక్యతకు నినాదాలు చేశారు. ఎస్ హెచ్ ఓ యాలాద్రి మాట్లాడుతూ సర్దార్ పటేల్ కృషి వల్లే భారత దేశం ఏకతా చిహ్నంగా నిలిచింది. యువత ఆయన ఆదర్శాలను అనుసరించి దేశ సేవలో ముందుండాలి అని పేర్కొన్నారు. ఈ కార్యద్రకమంలో పోలీసులు,కాలేజ్ సిబ్బంది,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరికీ పోలీస్ అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల 2కే రన్

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ చౌరస్తా నుండి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో కలిసి 2కే రన్ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్ నాయక్ , హెడ్ కానిస్టేబుల్ ధనుంజయ గౌడ్, , శ్రీనివాస్ గౌడ్, కానిస్టేబుల్ స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కిరణ్ యాదవ్, అనుష, కళాశాల ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జ్యోతి , సాయి వర్ధన్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్..

**నూతనకల్, మేజర్ న్యూస్ః**




జాతీయ సమైక్యతకు పాటుపడిన మహోన్నత వ్యక్తి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఎస్సై నాగరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ ర్యాలినీ ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత లో జాతీయ భావాలు, దేశభక్తి నీ పెంపొందించేందుకు పోలీసు శాఖ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు బలమైన స్ఫూర్తినిచ్చారన్నారు. ఆయన ఆలోచనలతోనే దేశ సమగ్రత సాధ్యమైందన్నారు. పటేల్ ఇచ్చిన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. యువత పెడదోవ పట్టకుండా ఉన్నత లక్ష్యాలను సాధించి పటేల్ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువకులు, విద్యార్థులు భారీగా ర్యాలీ లో పాల్గొన్నారు.

# పాలకులకు రైతుల గోస పట్టదా...!

## నష్టాలతో కన్నీళ్లు పెడుతుంటే రాజకీయం ముఖ్యమా
## పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి
## రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా..,వినతి పత్రం అందజేత

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్ః**

అకాల వర్షాలతో రైతులు నట్టేట మునిగి ఆందోళన చెందుతుంటే రైతుల గోసను పాలకులు పట్టుకొచ్చుకోవడం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించారు. నేలకొరిగిన గింజలు రాలిపోయిన వరి పేరతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా తుఫాను కారణంగా లక్షలాది ఎకదరాలు పంట నష్టం వాటిలిందని నల్గొండ జిల్లాలో సుమారు లక్ష ఎకరాలకు పైగా పంట లు నీటిపాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకుండా జూబీ హిల్స్ ఎన్నికలపై దృష్టి పెట్టడం సరైనది కాదన్నారు. రైతులు పంటలు నష్టపోయి ఇబ్బందులు పడుతున్న కనీసం ఓదార్చే పరిస్థితి లేకుండా పోయిందని ఆరోపించారు. రైతుల కోసం పాలకులకు పట్టదా అని ప్రశ్నించారు. రైతులు విత్తనాలు నాటి నుంచి మొదలుకొని ఎరువుల కోసం సాగునీటి కోసం చివరికి పండించిన పంట అమ్ముకునేందుకు నానా కష్టాలు పడుతున్నాడని ప్రతి సీజన్లో అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాల రీత్ పంటలు నష్టపోతే పంటల బీమా పథకం కింద రైతులకు ఆదుకోవాల్సి ఉంటుందని కానీ ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని అమలు చేయడం లేదని ఆరోపిచారు దాని ఫలితంగా ప్రకృతి వల్ల పంటల దెబ్బతింటే రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంట నష్టపోయిన



వివరాలను సేకరించి రైతులకు ఎకరానికి 30 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకాన్ని అమలు చేసి ఆపదలో రైతులను ఆదుకోవాలని అన్నారు. ఐకేపీ కేంద్రాలలో తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వాలు రైతులకు అండగా నిలవాలని ఆ విధంగా ప్రకటన చేయాలని కోరారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని డి ఏ ఓ శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు, సిపిఎం వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా నాయకులు వినోద్ నాయక్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, నాయకులు పాల్వాయి రాంరెడ్డి, గోవింద్ రెడ్డి, గాయం వీరా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, దయానంద్, అరుణ, కోటి రెడ్డి, చౌగాని వెంకన్న, కృష్ణయ్య, రామకృష్ణ, సూర్యం,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ లను ఊరు బయటకు తరలించాలని వినతి

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**




భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న వైన్స్ లను ఊరు బయటకు తరలించాలని శుక్రవారము భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి ,మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్కు మున్సిపల్ కేంద్రానికి చెందిన పలువురు నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సార బాలయ్య గౌడ్, గునీగంటి రమేష్ గౌడ్, సీత శ్రీరాములు ,గునిగంటి మల్లేష్ గౌడ్ , కొయ్యడ నరసింహ,పోనమోని శ్రీశైలం, డబ్బికార్ మహేష్,శెట్టి శ్రీనివాస్ ముదిరాజ్, వంగూరి రాజు, బోడిగే లింగంగౌడ్, గంగిడి సుదర్శన్ రెడ్డి,ఉన్నారు.

## యాదగిరిగుట్టలో ఐక్యత కోసం పరుగు

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః**



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని యాదగిరిగుట్ట పోలీసు శాఖ ఆధ్వర్యంలో రెండు కిలోమీటర్ల ఐక్యత కోసం పరుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠద్వారం నుండి ప్రారం భమైన ఈ ఐక్యత కోసం పరుగు కార్యక్రమం సుమారు రెండు కిలోమీటర్ల మేర కొనసాగింది. ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పోలీసులతో పాటు స్థానిక యువతీ, యువకులు వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ ఐక్యత కోసం పరుగు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేసిన స్థానిక యువతీ, యువకులకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.

## పర్యావరణ పరిశుభ్రత అందరి బాధ్యత"
## మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి

**సూర్యాపేట, మేజర్ న్యూస్ః**



సూర్యాపేట పట్టణ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి తెలిపారు. "స్వచ్ఛ సూర్యాపేట" కార్యక్రమం కింద శుక్రవారం ఉదయం స్థానిక 25వ వార్డులో "పర్యావరణ పరిశుభ్రత అందరి బాధ్యత" నినాదంతో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్వయంగా పాల్గొని వీధి పక్కన పెరిగిన కలుపు మొక్కలను తొలగించారు. ప్రజల్లో పరిశుభ్రత పట్ల చైతన్యం కల్పించేందుకు అధికారులందరినీ ప్రజలతో కలిసి పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వి సోమయ్య , సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ , టీఎంసీ శ్వేత సిబ్బంది, వార్డు అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా మున్సిపల్ కమిషనర్ పిలుపుకు స్పందించి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని శుభ్రతకు తమ వంతు సహకారం అందించారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః**




లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని సమైక్యత దినోత్సవ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షులు కీత కనకయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "సర్దార్ వల్లభాయ్ పటేల్ దూరదృష్టి, ధైర్యసాహసాలు, రాజకీయ పటిమ వల్లే చిన్న చిన్న ప్రిన్స్ల స్టేట్స్ భారతదేశంలో విలీనం కానై దేశ ఏకత్వానికి పునాది పడింది" అని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు జిలకర రామస్వామి, మూలగుండ్ల వెంకటరెడ్డి, లాయర్ విశ్వనాథ్, బసవ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**మోత్కూర్, మేజర్ న్యూస్:**

మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు బాలస్వస్థ కార్యక్రమంటీం రామన్నపేట వారి చేత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ గిరిజ, ఫార్మసిస్ట్ అన్నపూర్ణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎంపిటిసిల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు బోళ్ళ కరుణాకర్ ఎన్నిక

**సూర్యాపేట రూరల్,మేజర్ న్యూస్ః**



బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శిగా మండల పరిధిలోని ఎర్కారం గ్రామానికి చెందిన బోళ్ల కరుణాకర్ ను నియమించినట్లు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంతటి గొప్ప అవకాశ ఇచ్చినందుకు మరింత బాధ్యతగా బీసీ సమాజానికి సేవ చేస్తానని బిసి 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం చేస్తానని, తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతుల రామ్మూర్తి గౌడ్ ,ఎంబీసీ విద్యార్థి యువజన సంఘం అధ్యక్షుడు బడేసాబ్ అనంతుల అజయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 15వ జయంతి సందర్భంగా..రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ దగ్గుల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ..సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశంలో 562 సంస్థానంలో ముందుండి ఏకం చేయడంలో ముందుండి భారతదేశాన్ని ఒకే తాటి మీదికి తెచ్చి ఏకం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కే దక్కుతుందన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిని దేశం మొత్తం స్మరించుకోవాలని అన్నారు. స్థానిక బస్టాండ్ కేంద్రం నుండి నల్గొండ చౌరస్తా వరకు రన్ ఫర్ యూనిటీ ర్యాలీని పోలీస్ సిబ్బంది, పాఠశాల, కళాశాల విద్యార్థులు,యువకులు, నాయకులు తో కలిసి 50 మీటర్ల జాతీయ జెండాను స్కూల్ విద్యార్థులతో రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు , జేరిపోతల భరత్ గౌడ్, చింత సైదులు, ఆర్టీసీ కానిస్టేబుల్ సతీష్, మాదాస్ నరసింహ, బోడ శంకర్ , పందిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**



స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో గురువారం శ్రీ వెంకటేశ్వర స్వామి వా రికి తిరుప్పావడ సేవా శ్రీవారి సన్నిధిలో లక్ష్మి మంటపంలో ఉదయం సకల పుణ్య ప్రాప్తి కొరకు కార్తీక దామోదర హెూమమును నిర్వహించారు సకలభిష్టి కొరకు సత్యనారాయణ వ్రతమును ఆచరించారు అనంతరం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణం మహెూత్సవం అంగరంగ వైభవంగా అర్చక స్వాములు నిర్వహించారు ప్రతిరోజు నిర్వహించే స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో సుమారు 3000 మందికి పైగా భక్తులు పాల్గొని నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు